విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 29 సెప్టెంబరు 2024 | 8 పేజీలు

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

విశాలాంధ్ర- రేణిగుంట : భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డా. ధనంజయ వై. చంద్రచూడ్ తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం నేటి శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న భారత సిజెఐకి ఘన స్వాగతం లభించింది. జస్టిస్ పి.కృష్ణమోహన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి అండ్ అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ ఆఫ్ చిత్తూరు జిల్లా, జస్టిస్ వై. లక్ష్మణరావు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఏపీ హైకోర్టు, జస్టిస్ రాఘవ స్వామి రిజిస్ట్రార్ ప్రోటోకాల్ హైకోర్టు ఆఫ్ ఏపీ, జస్టిస్ రామకృష్ణ రిజిస్ట్రార్ మేనేజ్మెంట్ హై కోర్టు ఆఫ్ ఏపీ,

2

లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యిపై

రెండు రోజుల విచారణ

- సిట్‌లో సభ్యుడిగా తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు
- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సిట్ బృందం

విశాలాంధ్ర- తిరుపతి : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై దర్యాప్తు కోసం నియమించిన సిట్ బృందం రంగంలోకి దిగింది. శనివారం తొమ్మిది మంది సభ్యులతో కూడిన సిట్ టీమ్ తిరుమలకు చేరుకుంది. సిట్ అధిపతి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమలకు వచ్చారు.. ముందుగా సిట్ బృందం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. అనంతరం తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్‌కు చేరుకున్న సిట్ బృందం దర్యాప్తు ప్రారంభించింది. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యి కల్తీ విచారణ కోసం ఏర్పడిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తిరుమలకు చేరుకుంది.

వార్త 2లో

మొగిలి ఘాట్ వద్ద

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

హోర్డింగ్‌లు ఏర్పాటు చేయండి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : బంగారు పాల్యం మండలం మొగిలి ఘాట్ నందు ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ రహదారులు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మొగిలి ఘాట్‌లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై జాతీ య రహదారులు, రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.

2లో

భగత్ సింగ్ ఆశయాలను...

కొనసాగిస్తాం

\- సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్.

మహిళలకు రక్షణ కల్పించాలి ప్రత్యేక చట్టాలు అమలుపరచాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-తిరుపతి: నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తిరుపతి నగరంలో ఉన్నటువంటి భగత్ సింగ్ విగ్రహాలకి పూలమాలలువేసి 117వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్న వయస్సులోనే దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అదేవిధంగా ఉరికంబాన్ని చిరునవ్వుతో నవ్వి ఉరితాడును పూలమాలగా ధరించి భారతదేశంలో ఉండే ప్రతీ యువతకు ఆదర్శంగా ఉన్న యువకిశోరం జయంతి సందర్భంగా

2

రేణిగుంటకే ఓ వింత.. వారాంతపు సంత....!

- ఎండు చేపలకు ప్రసిద్ధి చెందిన సంత - ఆదాయం ఘనం అభివృద్ధి శూన్యం
- మౌలిక సదుపాయాల కోసం నిరీక్షణ - వర్షం వచ్చిందంటే ముక్కు మూసుకోవాల్సిందే

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంటలో జరిగే వారపు సంతకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ సంతకు రేణిగుంటలోని ప్రజలే కాక చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాదిమంది ప్రజలు ఇక్కడ కొనుగోలు చేయడానికి మరియు అమ్మకాలు నిర్వహించడానికి వస్తుంటారు. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందనంగా సంతలో కనీస మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయడంలో

2

ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు జిల్లా ఉమ్మడి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపల్ జడ్జి ఈ. భీమారావు, చీఫ్ ప్రోటోకాల్ ఆఫీసర్ గురునాథ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, పి.కోటేశ్వరరావు ప్రోటోకాల్ మెజిస్ట్రేట్, ధనుంజయ నాయుడు ప్రోటోకాల్ సూపరింటెండెంట్ తదితరులు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.రేపు ఆదివారం ఉదయం భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు.

కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి) ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌ను అరికట్టాలని, విద్యార్థులకు అవగాహన రావాలని వారు మాట్లాడారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికీ మహిళలకు రక్షణ లేని పరిస్థితి. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ నిజంగా మహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు, అగాయి త్యాలు పైన మాట్లాడే రాజకీయ నాయకత్వం లేకపోవడం సిగ్గుచేటు. 1947 నుంచి ఇప్పటివరకు కూడా మహిళలకు రక్షణ కల్పించాలని దేశవ్యాప్తంగా భగత్ సింగ్ వారసు లైన యువతి, యువకులు వాళ్ళ రోడ్లమీద వస్తున్నారే గాని రాజకీయ పార్టీ నాయకత్వం మాత్రం నోరు మెదపడం లేదు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినాగానీ మహిళలకు రక్షణ లేని పరిస్థితి. మహిళలకు రక్షణ కల్పించని ప్రభుత్వాలు ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే కాబట్టి ప్రభుత్వాలు ఆలోచించి దేశంలో ఉన్నటువంటి మహిళలకు రక్షణ కల్పించాలి. అదేవిధంగా మహిళలకు ప్రత్యేక చట్టాలు అమలుపరచాలని కోరడం జరిగింది. అదేవిధంగా భగత్ సింగ్ స్ఫూర్తితో అందరూ చదివి మంచి స్థాయిలో ఎదగా లని విద్యార్థులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కాలయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కోకన్వీనర్ ప్రీతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ,ప్రవీణ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జింక నాగరాజు పార్టీ, విద్యార్థి ,యువజన ,ప్రజా సంఘ నాయకులు పద్మనాథ్, శివ,ప్రమీల, నాగరాజు, వినయ్, ఓం రాజ్, హరికృష్ణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు విచారణ

(మొదటి పేజీ తరువాయి) సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగా తిరుమల చేరుకున్నారు. అంతక ముందే విశాఖ డీఐజీ గోపినాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజు తిరుమలకు చేరుకున్నారు. వందే భారత్ రైలులో ఇద్దరు డీఎస్పీలు సీతారామారావు, శివనారాయణ స్వామి, ఉమా మహేశ్వర్, సూర్యనారాయణలు, సీఐ సత్యనారాయణ తిరుమలకు చేరుకున్న వారిలో ఉన్నారు. సిట్ లో సభ్యుడిగా తిరుపతి అడ్మిన్ ఎఎస్పీ వెంకటరావు స్థానికంగా ఉంటూ విచారణకు సహకరించనున్నారు. తిరుమలకు చేరుకున్న సిట్ బృందం సభ్యులు ముందుగా తిరు మల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం తిరుపతికి చేరుకున్న సిట్ బృందం స్థానిక పద్మావతి గెస్ హౌస్‌లో సమావేశమైంది. సిట్ అధిపతి, ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠి దర్యాప్తు విషయమై సభ్యులతో సమావేశమై చర్చించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేది కలో స్పష్టం చేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబు ఈ వివాదంపై సమగ్ర విచారణకు సిట్‌ను ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూలో వినియోగించిన నెయ్యిపై సిట్ సమగ్ర విచారణ చేయనుంది... తిరుపతితో పాటు తిరుమల అనుబంధ విభాగాలను పరిశీలించిన అనంతరం సిట్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది.

ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపట్టే పనులను వారంలోపు పూర్తి చేయాలన్నారు. మొగిలి ఘాట్ వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి ఒక అంబులెన్స్, క్రేన్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా వాహనదారులకు తెలిసేందుకు 200 మీటర్లకు ఒకచోట వివిధ బాషలలో హోర్డింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనితోపాటు పెట్రోలింగ్ వెహికల్‌ను అందుబాటులో ఉంచాలని పటిష్టంగా బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాల న్నారు. దీనితో పాటు సైన్ బోర్డుల ఏర్పాటు ముఖ్యమన్నారు. ధర్మ ప్లాస్టిక్, డ్రమ్స్ స్టిక్కర్స్, బీటీరంబ్లిక్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే రెస్పాండ్ అయ్యేలా జాతీయ రహదారుల పక్కన అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు.అతి వేగం నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు ప్రధానంగా మొగిలిఘాట్ నందు తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని స్పష్టంగా తెలిసేలా ప్రాణం యొక్క విలువ తెలిసేలా, అతివేగం అనర్థమనే విషయాల పై మరింత స్పష్టమైన అవగాహన కలిగించేలా హోర్డింగ్ లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. చేపడుతున్న ముందస్తు పనులను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని ఎన్ హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్ హెచ్ పి డి వెంకటేశ్వర్లు డిటిసి నిరంజన్ రెడ్డి,పిఆర్ ఎస్ ఈ శంకరనారాయణ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వారాంతపు సంత....!

విఫలమైన పంచాయతీ అధికారుల తీరు అనేక విమర్శలకు దారి తీస్తుంది.మండల కేంద్రమైన రేణిగుంట పట్టణంలో ఎన్నో దశాబ్దాల కాలంగా ప్రతి శనివారం నిర్వహించే వారాంతపు సంత ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ప్రధానంగా ఎండు చాపల విక్రయానికి పెట్టింది పేరు రేణిగుంట సంత చుట్టుపక్కల జిల్లాల నుంచే కాకుండా నెల్లూరు ,రాజమండ్రి, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాల నుంచి చెరువు మెత్తాల్లు, సముద్రపు సొరచాపల వరకు అన్ని రకాల ఎండు చాపలు ఇక్కడ విక్రయిస్తారు. అందుకే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎండు చాపలకు ప్రసిద్ధి చెందింది వారపు సంత. దీనితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు స్వయంగా పండించినకూరగాయలు,ఆకుకూరలు, మొదలగు పండ్లు విక్రయాలు చేస్తుంటారు. వారపు సంతవలన పంచాయతీకి లక్షల్లో ఆదాయం వస్తున్న అభివృద్ధిలో మాత్రం శూన్యం అనే చెప్పాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మౌలిక సదుపాయాలు మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

మన ఇల్లు మన గౌరవం అవగాహన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మన ఇల్లు మన గౌరవం అవగాహన కార్యక్రమాన్ని పచ్చికాపల్లం లో శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ హరినాద్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు మండలానికి మంజూరు కాబడిన ఇంటి నిర్మాణములు జరుగు లేఔట్లకు మరియు కాలనీలకు గ్రామ సచివాలయపు కార్యదర్శులను ప్రత్యేక అధికారులుగా నియమి ంచి ఉన్నారన్నారు. వారు మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమ మును నిర్వహించవలసి ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పచ్చికాఫలం లేఔట్ లో లబ్ధిదారులందరినీ కలిసి అవగాహన కల్పించబడినదన్నారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 నందు గృహములు మంజూరు కాబడిన లబ్ధిదారులను ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 (ఫేస్-2) లోకి మార్చబడదన్నారు. ఆదేవిదంగా మార్చి 2025 తర్వాత గృహ నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులు వారి సొంత ఖర్చులతో గృహాన్ని నిర్మించుకోవలసి వస్తుందన్నారు. లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న గృహ నిర్మాణం కొరకు స్వయం సహాయక సంఘాలలో సభ్యులు అయిన వారిని గుర్తించి వారి అర్హత మేరకు రుణాలు ఇప్పిస్తామని చెప్పారు.గృహ నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 90 రోజుల పని వేతనాలను ఇవ్వడం జరుగుతున్నద న్నారు. ఇందులో పునాది దశకు 50 రోజులు గోడల దశకు మరో 40 పనిదినాలను చెల్లించడానికి తగిన విధంగా చర్యలు తీసుకొని లబ్ధిదారులకు ఆర్థికంగా ఉపయోగపడే విధంగా చూసుకుంటామన్నారు. లేఔట్ లో గృహ నిర్మాణం కు సంబంధించి అంతర్గత రోడ్లు నీటి సరఫరా విద్యుత్తు తదితర మరమ్మత్తులను చేసి ఇంటి నిర్మాణమునకు ఎలాంటి సమస్యలను లేకుండా చూసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం నకు మండల ప్రత్యేక అధికారి శ్రీమతి రూపసుందరి ఏడి వెదురుకు ప్పం వారు ఎంపీడీవో హరినాథ్ బాబు హౌసింగ్ ఏఈ పృథ్వి పంచా యతీ కార్యదర్శి మోహన్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిధిలో ధర్మరాజ స్వామి ఆలయం వద్ద గల శ్రీచైతన్య పాఠశాలలో 'హెల్తీ ఇండియా' వేడుకల్లో భాగంగా శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు.అదేవిధంగా దంత ఆరోగ్యం గురించి వివరించారు. కాగా ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం, జంక్ ఫుడ్ పై నాటిక ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నిరోష మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తినాలన్నారు. మన ఆరోగ్యం మనచేతుల్లోనే ఉంటుందన్నారు. తదుపరి అతిధులను పూలమాల వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ సురేంద్రబాబు, పీఈటీ శంకర్, ఇంచార్జిలు సోనియా, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర -చిత్తూరు : బంగారుపాళ్యం మండలం మొగిలి ఘాట్లో రోడ్డు లో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే ఉంది శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతి చెందింది. అతివేగంతో లారీని ఓవర్ టెక్ చేయబోయిన కారును తప్పించబోయి రోడ్డు పక్కన నడిచి వస్తున్న మహిళపై లారీ దూసుకెల్లడంతో మహిళ ఘటనా స్థలంలోని మృతి చెందింది. దీంతో రోడ్డుకు అడ్డంగా లారీ పడుకోవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు .ఘటన స్థలానికి చేరుకునీ సహాయ చర్యలు చేపట్టారు.

పెంచు కుమార్ కు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం: సిపిఐ

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి గ్రామ శక్తి సందర్భంగా కాంపాళ్యంకు చెందిన చెంచు కుమార్ పై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారని ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ అతనికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని సిపిఐ సిపిఎం ఇతర ప్రజా సంఘాలు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులని వెంటనే ఆదుకొని న్యాయం చేయాలని లేకపోతే నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ విధంగా దాడి చేయడం దారుణమని తిరుపతిలో పెద్ద ఎత్తున గంగ జాతర జరుగుతున్నప్పటికీ ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని కొన్ని సంవత్సరాలుగా పోలేరమ్మ జాతర వెంకటగిరిలో జరుగుతున్నప్పటికీ ఇలాంటి సందర్భాలు ఏనాడు జరగలేదని 20 మంది పోలీసులు ఒక వ్యక్తిపై దాడి చేయడం దారుణ మని పోలీసులను చొక్కా పట్టుకున్నందువల్లే కొట్టామని చెప్పడం దారుణంగా ఉందని చొక్కా పట్టుకున్నట్లు ఎటువంటి వేడిగా ఉన్న చూపించాలని డిమాండ్ చేశారు ఒకపక్క దళితులను రక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు చేస్తున్నప్పటికీ పోలీసులు ఏ విధంగా ప్రవర్తించడం సరికాదని బాధిత కుటుంబానికి రెండు ఎకరాల పొలాన్ని ఇంటి స్థలం ఉద్యోగం ఇచ్చి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు చిన్న కేసులైన గుడ్డలు ఊడదీసి సెల్లులో పోలీసులు ఇలాంటి ఘటన జరిగినప్పటికీ వారిని ఎందుకు అరెస్టు చేయలేదని విమర్శించారు ఎస్ పి డి ఎస్ పి సి ఐ ఎస్ ఐ లు రంగా శాంతియుతంగా న్యాయం చేస్తామని చెప్పినప్పటికీ మూడు రోజులవుతున్న వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం కేసును తప్పుదారి పట్టిస అనంతరం ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తిరుపతి వెంకటగిరి జాతరలను ఎంతో ప్రాముఖ్యంగా అనాధ నుండి చెప్పుకుంటారు వి జాతర దళితులకు ఎంతో ముఖ్యమైనదని అమ్మ జాతరలో యువత అల్లరి వేయడం, చిందులు వేయడం సహజమని అలాంటిది పోలీసులు వారిపై లాటి చార్జ్ చేసి రౌడీలు గుండాల మాదిర వ్యవహరించారని కేవలం బోర ఊదాడని నెపంతో పోలీసులు ఆ పిల్లవాడిని 20 మంది కొట్టడం దారుణమన దమే ఒరేయ్ నిజంగా ఆ వ్యక్తి పోలీసుల కాలర్ పట్టుకుని ఉంటే న్యాయబద్ధంగా అరెస్టు చేసి జైలులో పెట్టాలని అంతేగాని ఇలాంటి పనులు చేయకూడదని తెలిపారు పిచ్చిరెడ్డి ఇచ్చి ఆ వ్యక్తి పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఒళ్లంతా రక్తం చిందిస్తూ కాలు నుండి రక్తం కారుతూ ఉందని ఒళ్లంతా కట్టుతో నిండిపోయి ఉన్నాయని వెంటనే ఎస్పీ గారు ఈ విషయం గురించి జోక్యం కలిగించుకొని నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు ఉన్నత వర్గాలకు చెందిన పిల్లలకైతే ఇలాంటివి జరిగేవి కాదని కేవలం దళితులు కావడంతో బరితెగించి వారిపై దాడి చేశారని బాధితుడు అన్ని విధాల ఆదుకోవాలని తెలిపారు.వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ పోలీసులు సక్రమంగా విధులు నిర్వహించి ఉంటే ఇలాంటి అన్యాయం జరిగేది కాదు అని వారే మద్యం తాగి పర్యవేక్షణ చేశారని ప్రజలు చెప్పుకుంటూ ఉన్నారని తెలిసిన వారిని మాత్రమే క్యూ లైన్ లో పంపించి తెలియని వారిని వెనక్కి నెట్టు వేశారని ఇది ఒక కుట్రపూరితంగా జరిగిందని ఇలాంటి అన్యాయాలు జరగకుండా ప్రజా సంఘాలు వామపక్షాలు ఏకమై ప్రజలకు అండగా నిలబడాలని కోరారు దాడిలో పాల్గొన్న పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం సిపిఎం కార్యదర్శి సిపిఎం కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ హీరో నందు పోలీసులు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దళితుల హక్కుల కోసం పోరాడాలని స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణ దీనిపై ఇప్పటివరకు స్పందించలేదని కనీసం పరామర్శిం చలేదని స్థానిక ఎంపీ గురుమూర్తి స్పందించి బాధితుడుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నాయకులకు కేవలం ఓట్లు అప్పుడు మాత్రమే దళితులు గుర్తుకు వస్తారని ఎలాంటి సందర్భాలలో ఆదుకునే వారే లేరని ప్రతి ఒక్కరికి ఏ పని చేయాలన్న దళితులు కావాలని దళితులకు అన్యాయం జరిగితే మాత్రం ఏ ఒక్కరు స్పందించడం లేదని మాధురి న్యాయం జరగకపోతే దలుసంగాలన్నీ ఏకమై న్యాయం జరిగే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

తిరుమల లడ్డుపై అసత్య ప్రచారాలు చేస్తే దేవుడే శిక్షిస్తాడు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర – గూడూరు : రాజకీయ దురుద్దేశంతో పవిత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని లడ్డూ ప్రసాదం పై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని భగవంతుడు క్షమించడని వైసిపి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి వెల్లడించారు. తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో తప్పు చేసిన వారిని శిక్షించాలని గూడూరు పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైసిపి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరీగా మురళి , నాయకులు పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజకీయాలకు పవిత్రమైన భగవంతుడిని కూడా అధికార పార్టీ వాడుకుంటుందని అధికారంలోకి వచ్చి 100 రోజు లు అయినా ఎటువంటి అభివృద్ధి చేయక ప్రజల దృష్టి మార్చ డానికి లడ్డు అంశాన్ని తీసుకువచ్చారని అన్నారు. వందరోజుల పండుగలో ప్రజలు టిడిపి నాయకులను ఇచ్చిన హామీలు ఎం దుకు నెరవేర్చడం లేదని ప్రశ్నిస్తున్నారని తెలిపారు .కలియుగ దైవం ప్రసన్న వెంకటేశ్వర స్వామి లడ్డు వ్యవహారంలో తప్పు చేసిన వారిని శిక్షించాలని పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయ్ కుమార్ ,ధనుంజయ రెడ్డి ,బొమ్మిడి శ్రీనివాసులు,మధుసూదన్ రెడ్డి ,కోట మండల కన్వీ నర్ సంపత్ కుమార్ రెడ్డి ,నియోజకవర్గ యువత అధ్యక్షులు సాం బ ప్రసాద్ రెడ్డి ,సునీల్ రెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పశు వైద్యశాలకు డాక్టర్‌ను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర – పుంగనూరు: భీమ్గానిపల్లి గ్రామంలో ఉన్న పశువైద్యశాలకు గత నాలుగు నెలలుగా పశువుల వైద్యులు లేకపోవడం వల్ల పాడి రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పుంగనూరు డివిజన్ ఏడి మనోహర్ ను శనివారం రోజున భీమ్ గాని పల్లి పంచాయతీకి చెందిన పాడి రైతులు రమణ రామాంజులు నిలదీయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుమార్లు ఏడికి తెలియజేసిన పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా వైద్యశాలకు ఏ ఒక్క పశువైద్యాధికారి రావడం లేదన్నారు దీనివలన ప్రైవేట్ వైద్యులపై ఆధారపడడం వలన వారు వేయి రూపాయల నుండి 2000 వరకు మా నుండి వసూలు చేస్తూ వైద్యం చేస్తున్నారన్నారు పై నగదు ఇచ్చే పరిస్థితి మాకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భీమ్ గాని పల్లి వైద్యశాల కు వచ్చే మందులు ఏమైతున్నాయో భగవం తునికి తెలియాలని వారు వాపోయారు ప్రైవేట్ మెడికల్ స్టోర్లో సొంత డబ్బులు పెట్టి మందులు కొనుక్కోవడం జరుగుతుందన్నారు వైద్యశాలకు వచ్చే మందులు పైన కూడా ఉన్నత అధికారులు విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా పశు వైద్యాధికారులు చర్యలు చేపట్టి భీమగనపల్లి వైద్యశాలకు డాక్టర్ను ఏర్పాటు చేసి పాడి రైతుల పక్షాన నిలబడాలని కోరుచున్నామన్నారు.

ఆదిశంకరలో ముగిసిన హ్యాకథాన్

విశాలాంధ్ర– గూడూరు: గూడూరు పట్టణంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల లో 24 గంటల హ్యాక థాన్ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్ మాట్లాడుతూ హ్యాకథాన్ లో పాల్గొన్న విద్యా ర్థులు పట్టు దలతో ఇచ్చిన సమయంలో పూర్తి చేయడం అభినందనీ యం అన్నారు.అదేవిధంగా ఈ హ్యాకథాన్ లో పలు కళాశాలల విద్యా ర్థులు పాల్గొనడం అభినందనీయం అన్నారు.అనంతరం కళాశాల చైర్మన్ వంకీ పెంచలయ్య విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కలశాల వైస్ చైర్మన్ వంకీ అనూష , డీన్ రాజయ్య, ఇ మ్మానుయోల్, సురేష్ ,ఏవో రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్విమ్స్‌లో మాదక ద్రవ్య వ్యతిరేక అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర – తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఫిజియోథెరపీ కాలేజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6.00 గం॥ం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు "డ్రగ్ ఫ్రీ ఇండియా" కార్యక్రమంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియో థెరఫి ప్రిన్సిపాల్ ప్రొ? డా? కె. మాధవి గారు మాట్లాడు తూ... నషా ముక్త్ భారత్ అభియాన్ దేశంలోని అన్ని చోట్ల అమలు లో ఉన్న మాదకద్రవ్యాల రహిత భారతదేశం గా మార్చే ఒక కార్యక్రమం. ఈ ప్రచారం ఆరోగ్య కరమైన సమాజం వైపు వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకు న్నామని తెలియజేశారు. విద్యార్థి జీవితంలో సరైన మార్గంలో నడవడం చాలా అవసరమని పేర్కొ న్నారు. మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. మంచి ఆలో చన, శారీరక వ్యాయామాలు, మంచి ఆహార సూత్రాలు పాటిం చడం ద్వారా ఆరోగ్య కరమైన జీవనశైలికి తోడ్ప డుతుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం మరి యు వ్యక్తిగత జీవితం, కుటుంబం, సామాజిక జీవి తంలో దాని హానికరమైన పరిణామాలను చిత్రీ కరిం చిన విద్యార్థులు స్కిట్ చాలా చక్కగా ప్రదర్శించారని ఈ కార్యక్రమం ద్వారా స్విమ్స్ పేషెంట్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ఆర్గనై జింగ్ సభ్యులు డా.ఎన్.కవిత, డా.కె. సెంథిల్ కుమార్ వ్యవహరిం చారు.ఈ కార్యక్రమంలో డా.వి. శ్రీకు మారి, డా.సి. శాంతి, డా.ఎం. సురేష్ కుమార్, జి.కామేశ్వరి పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర – గూడూరు : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందజేయాలని టాస్క్‌ఫోర్స్ జిల్లా కార్యక్రమం అధికారి వైద్యుడు శ్రీనివాసరావు తెలిపారు . గూడూరు మండలం పోటుపాలెం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ను పర్యవేక్షించారు. గ్రామంలోనీ గర్భవతులను వైద్య పరీక్షలు చేయించారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలును వివరించారు.గర్భవతులు , బాలింతలు , చిన్నారులు , ఆరోగ్యం పై పలు సూచనలు , సలహాలు ను అందించారు.అనంతరం పలు రికార్డ్ లు ను తనిఖీ చేశారు. సచివాలయం వారిగా వైద్య సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జ్యోతి ,నాగేంద్ర , సూపర్ వైజర్ నరేష్ , టెక్నీషియన్ ప్రకాష్ , సూపర్ వైజర్ ఉమ , సౌజన్య ,కవిత ,శశికళ , తదితరులు పాల్గొన్నారు.

పిచ్చి కుక్కకాటు వల్ల రేబిస్ వైరస్ వ్యాధి

విశాలాంధ్ర–సత్యవేడు: పిచ్చికుక్క కాటు వల్ల రేబిస్ వైరస్లు శరీరంలోకి ప్రవేశిస్తుందని సత్యవేడు మండలం దాసుకుప్పం పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుణశేఖర్ చెప్పారు.శనివారం ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని దాసుకుప్పం పీహెచ్సీలో పిచ్చికుక్క కాటువల్ల తలెత్తే అనర్థాలపై రోగులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ పిచ్చికుక్క కరిచినపుడు వాటి లాలాజలం ద్వారా రేబిస్ వైరస్లు వ్యక్తి శరీరంలోకి ప్రవేశిస్తుందన్నారు.కుక్కకాటు వల్ల గాయమైన లోతు బట్టి రేబిస్ వ్యాధి బయటపడుతుంది అన్నారు.అయితే ఈ వ్యాధి వచ్చిన నాలుగు రోజుల్లోపు వ్యక్తి మృత్యువాత పడే అవకాశం ఉన్నట్లు వివరించారు. గతంలో లాగా కుక్క కాటుకు బొడ్డు చుట్టూ ఇంజక్షన్ వేయాల్సిన అవసరం లేదన్నారు.కేవలం 0,3,7,28 రోజుల్లో నాలుగు ఇంజక్షన్లు వేసుకుంటే సరిపోతుం దన్నారు.అయితే ఏది ఏమైనా పిచ్చికుక్కలతో చాలా జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సీ ఎంపిహెచ్ఈఓ సుబ్రహ్మణ్యం,సూపర్వైజర్ నాగజ్యోతి,ల్యాబ్ టెక్నీషియన్ మురళి,హెడ్ నర్స్ పార్వతి,ఫార్మసిస్ట్ భార్గవి,పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసుకోవాలి

విశాలాంధ్ర–సత్యవేడు: హౌసింగ్ లేఅవుట్లలోని ప్రతి లబ్ధిదారులు వారి ఇండ్ల నిర్మాణాలను గడువుకు లోపు పూర్తి చేసుకోవాలని సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.శనివారం మండల పరిధిలోని కాలమ నాయుడుపేట,కొత్తమరికుప్పం హౌసింగ్ లేఅవుట్లు వద్ద సత్యవేడు పంచాయతీ కార్యదర్శి ముని రవికుమార్ పర్యవేక్షణలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి నెలాఖరు లోపు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న పక్క గృహాలను సంబంధిత లబ్ధిదారులు పూర్తి చేసుకుంటే బిల్లులు కూడా వెనువెంటనే జమవుతుందన్నారు. అందువల్ల లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.నిర్మాణానికి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే సంబంధిత సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, హౌసింగ్ అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సెక్రెటరీ హరీష్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కీర్తన,హర్ష, త్యాగరాజు,మహేష్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గాని పల్లి డంపింగ్ యార్డును ధ్వంసం చేసిన దుండగులు



విశాలాంధ్ర -పునూరు: మండలంలోని భీమ్ గాని పల్లి గ్రామ పంచా యతీ పరిధిలో ఉన్న చెత్తను వేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వెంకటాద్రి కాలనీలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ను శుక్రవారం రోజు రాత్రి కొంతమంది గుర్తు తెలియని దుండగులు అక్కడే మద్యం సేవించి మద్యం మత్తులో మద్యం బాటలను అక్కడే వేసి డంపింగ్ యార్డ్ కు నాలు గు వైపులా ఉన్న ప్రహరీ గోడలను ధ్వంసం చేయడం జరిగింది దీనిపై విచారణ జరిపి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు చేపట్టాలని భీమ గాని పల్లి గ్రామస్తులు కోరారు.

కోగిలిలో ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర – చిట్టమూరు: కోగిలిలో పోషకాహార మాసోత్సవాలను సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం మండల పరిధిలోని కోట ప్రాజెక్టు ఐసిడిఎస్ మల్లాం సెక్టార్లో నీ కోగిలి ఎస్సీ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ ముని కుమారి ఆదేశాల మేరకు సూపర్వైజర్ పద్మ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహిం చారు. ఈ సమావేశంలో సిడిపిఓ ముని కుమారి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తినటం వల్ల పిల్లలకు శారీరక అభివృద్ధి,మానసిక అభివృద్ధి, మేధాశక్తి లభిస్తుందని ఆమె అన్నారు. సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివ రించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు చిట్టెమ్మ, పార్వతమ్మ, ఏఎన్ఎం అమీద,రుక్మిణి, ఆశ వర్కర్లు వీరమ్మ, తల్లులు పాల్గొన్నారు.

చంద్రబాబు పాపాలు ప్రక్షాళన కోసమే

హిందూ దేవాలయాల్లో వైఎస్ఆర్సిపి పూజలు

విశాలాంధ్ర– వరదయ్యపాలెం : తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎంతో పవిత్రంగా భావించే లడ్డు ప్రసాదం పై చంద్రబాబు రాజకీయ లబ్ది కోసం చేపట్టిన ఆరోపణలు ప్రక్షాళన కావాలని కోరుతూ హిందూ దేవాలయాల్లో రాష్ట్రవ్యాప్తంగా పూజలు చేపట్టినట్లు మండల వైయస్సార్సిపి కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆ మేరకు శనివారం వరదయ్యపాలెం మండలంలోని పాండూరు సమీపంలోని శ్రీ జ్యోతి స్వరాలయం, వరదయ్యపాలెం లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, అమ్మూరు సమీపంలోని కోణక్షమ్మ అమ్మవారి ఆలయంలో, బత్తల వల్లంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, తొండంబట్టులోని శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పూజలు చేపట్టారు. కార్యక్రమం లో జే సి ఎస్ కన్వీనర్ చిన్న, స్థానిక ఎంపీటీసీ సామర్ల భువనేశ్వరి హరి, ఉప సర్పంచ్ మహేంద్ర, నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ శోభన్ యాదవ్,పార్టీ నాయకులు చలమత్తూరు భాస్కర్ రెడ్డి, శివ యాదవ్ , బొప్పన తిలక్ బాబు, సాయి రెడ్డి, మునస్వామి యాదవ్, గిరి రెడ్డి, భూషణం, సురేష్ ,వరద,దయాకర్, కుమార్, శ్యామ్ తదుపరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి కోగిలి మునిచందు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో నిర్వహించారు. ఇందులో భాగంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కత్తి రవి, కోగిలి మునిచందు మాట్లాడుతూ... అతి చిన్న వయసులోనే అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, చంద్రశేఖర ఆజాద్ వంటి యువ కిశోరాలు దేశం కోసం ప్రాణత్యాగం చేశారన్నారు. 1931 మార్చి 23న భగత్ సింగ్‌తో పాటు ఆయన సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను లాహోర్‌లో ఉరి తీయడం జరిగిందన్నారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటు చేశారన్నారు. 14 ఏళ్ల ప్రాయంలోనే మహాత్ముడి పిలుపుతో సహాయ నిరాకరణ ఉద్యమంలోకి దూకాడన్నారు. గాంధీ సహాయనిరాకరణ ఉద్యమాన్ని అకస్మాత్తుగా నిలిపేయడం భగత్‌సింగ్‌కు నచ్చలేదన్నారు. అందుకే తన పంథాలోనే పోరాటం చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. తనకు నచ్చే

వేదికలను వెతుక్కున్నాడని వారు తెలిపారు. ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన భగత్ సింగ్ సామ్యవాదానికి ఆకర్షితుడయ్యాడన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మత ద్వేషాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి తొండు మల్లికార్జున్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జ్యోతి సాయి, విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయంలో 'సాంప్రదాయం' బోర్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో సాంప్రదాయ వస్త్రధారణపై ఇన్ ఛార్జి కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర ఆజాద్ ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేశారు. నాలుగు రోజుల క్రితం బాధ్యతలు తీసుకున్న ఈయన ముందుగా ఆలయంలో పనిచేసే అన్ని విభాగాల సిబ్బంది సాంప్రదాయ వస్త్రధారణతో ఉండాలని నిబంధన పెట్టారు. సిబ్బంది అందరూ పాటిస్తున్నారు. అదేవిధంగా భక్తులు కూడా సాంప్రదాయ వస్త్ర ధారణ పాటించి సహకరించాలని ఆయన బోర్డులను ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీనిపై సాంప్రదాయ వాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ పలు ఆలయాల్లో వైఎస్ఆర్సిపి నాయకుల పూజలు

విశాలాంధ్ర-సత్యవేడు: తిరుమల పవిత్రతను దెబ్బతీసే విధంగా లడ్డు కల్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ సత్యవేడు మండల వైఎస్ఆర్సిపి నాయకులు పలు ఆలయాల్లో శనివారం పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇరుగుళం, మల్లవారిపాలెం పడమర సర్పంచులు శేఖర్,నీరజ సంజయ్ కుమార్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ దయాకర్ రెడ్డి, వైఎస్ ఆర్సిపి జిల్లా యువత ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డి, పరంజ్యోతి తదితరులు ఇరుగుళం ఉమా మహేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. ఇదే తరహాలో సత్యవేడు పట్టణం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బెల్ట్ రమేష్, శ్రీనివాసులు రెడ్డి,శ్యాం ప్రసాద్ రెడ్డి,గోవిందస్వామి, పళని తదితరులు పూజలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు తయారీలో కల్తీ జరిగినట్టు ముఖ్యమంత్రి ఆరోపణలు వాస్తవ దూరమన్నారు. ఇది తిరుమల పవిత్రతను భక్తుల మనోభావాన్ని దెబ్బతీస్తుందన్నారు.

పోటా పోటీగా పంచాయతీ వేలం పాట

విశాలాంధ్ర-చంద్రగిరి: ఆరు నెలల కాలానికి చంద్రగిరి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆదాయమిచ్చు వనరుల యందు రుసుములు వసూలు చేసుకునే హక్కు కొరకు శనివారం జరిగిన వేలం పాట పోటా పోటీగా జరిగింది. అక్టోబరు 1 నుండి మార్చి 31, 2025 వరకు ఆరునెలలు కాలానికి వారపు సంతను రూ.14,61,000 లకు ఓ.షణ్ముగ రెడ్డి పెచ్చు పాట పాడి రుసుము వసూలు హక్కుదారులుగా నిలిచారు. గతంలో (2023-2024) ఒక సంవత్సర కాలానికి ఇదే వారపు సంత రూ.23,24,000 కాగా ఈ ఏడాది ఆరు నెలల కాలానికి ఎక్కువగా పోయినట్టు సమాచారం. ప్రైవేట్ బస్టాండ్ (ఏపీఎస్ఆర్టీసీ మినహా) గతంలో (2023-2024) ఒక సంవత్సర కాలానికి రూ.7,00,000 కాగా ప్రస్తుత ఆరు నెలల కాలానికి ఎ.వెంకట్ రెడ్డి రూ.4,20,000 లకు పాట దక్కించుకున్నాడు. జంతువధ శాల గత ఏడాది కాలానికి రూ.1,09,500 కాగా ఈ ఏడాది పాట దారుడు పి.నాగరాజు రెడ్డి ఆక్షేపణతో వాయిదా పడింది. వేలం పాట ద్వారా పంచాయతీకి రాబడిన నిధులను గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు వెచ్చిస్తామని సర్పంచ్ రూప రామ్మూర్తి, ఈవో మహేశ్వరయ్య తెలిపారు. గుత్తే దారులు స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-చిట్టమూరు: పోషకాహార మాసోత్సవాలను శనివారం కోట ప్రాజెక్టు పరిధి లోని ఆరూరు పంచాయతీ లోని రాఘువారిపాలెంలో ప్రాజెక్టు అధికారి మునికుమారి ఆధ్వర్యంలో సూపర్వైజర్ లక్ష్మి నారాయణమ్మ పోషకాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మసోత్సవాల్లో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ రక్తహీనత గురించి గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రారుగా జివి కొండారెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి సబ్ రిజిస్ట్రారుగా జివి కొండారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా శ్రీకాళహస్తిలో సబ్ రిజిస్ట్రారుగా పనిచే స్తున్న జివి కొండారెడ్డి చంద్రగిరికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తుండిన మోహన్ బాబు నగరి సబ్ రిజిస్ట్రారుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రారు జివి కొండారెడ్డిని డాక్యుమెంట్ రైటర్లు దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ రైతులకు, పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొంపిచెర్ల: స్వర్ణాంధ్రప్రదేశ్ -2047 అంశంపై మండల స్థాయి వక్తృత్వ, వ్యాసరచన పోటీలు మండలం లోని జడ్పీఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాల్లో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా శాఖ ఆదేశాల మేరకు విద్యార్థుల సలహాలు, సూచనల కోసం 'స్వర్ణాంధ్ర 2047' అనే అంశంపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రాన్ని, దేశాన్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీలలో దీక్షిత, జోయా, వీణా వాణి, వీరు మండల స్థాయి వ్యాసరచన పోటీలలో పాల్గొన్నారు. వ్యక్తిత్వ పోటీలలో సాయి ప్రియ, మహమ్మద్ అజీమ్, షాజని పాల్గొన్నారు. డ్రాయింగ్‌లో సానా అంజుమ్, తరుణ్ కుమార్, సంగీత, గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో రెడప్ప ఆచారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. గెలుపొందిన విద్యార్థులు ఈనెల 30వ తేదీన జిల్లాస్థాయి పోటీలకు పాల్గొన వలసిందిగా ఎంఈఓ ఇందిరా, శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోకనాథరెడ్డి, విజయ కుమారి, ఎర్రం రావు, రంగారెడ్డి తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముళ్లపూడి గిరిజనకాలనీలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముళ్లపూడి గిరిజన కాలనీలో భగత్ సింగ్ 117వ జయంతి పురస్కరించుకుని ఎంజీఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూరి సహకారంతో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గిరిజనులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా వైద్యులు డాక్టర్ వివేక్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ శ్వేత పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఇళ్ల చుట్టూ నీరు నిలవకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. దోమల బారిన పడకుండా చూసుకోవాలని... వేడి నీరు తాగాలని సూచించారు. చిన్నపిల్లలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా స్నానాలు చేయాలన్నారు. జ్వరాలు, దగ్గు, జలుబు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆస్పత్రి మేనేజరు మధు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, మండల కార్యదర్శి మించల శివకుమార్, ఏఐటీయూసీ నాయకులు శ్రీధర్, కళ్యాణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

30న ఐతేపల్లిలో మహాజన సభ

విశాలాంధ్ర-చంద్రగిరి: ఐతేపల్లి సహకార సంఘం మహాజన సభను ఈనెల 30వ తేదీ నిర్వహించనున్నట్లు అఫీషియల్ పర్సన్ ఇన్చార్జి ప్రదీప్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కార్యాలయ ఆవరణలో జరిగే సమావేశంలో 2024 ఏప్రిల్ ఒకటి నుంచి ఆగస్టు 31 వరకు జరిగిన లావాదేవీలు, జమా ఖర్చులు, 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ నివేదికను పరిశీలించి, ఆమోదం కోరుతామన్నారు. సంఘం కంప్యూటీకరణలో భాగంగా సంఘ సభ్యులు తమ ఈకేవైసీ కోసం ఆధార్, భూమి పాసు పుస్తకాలు ఇప్పటివరకు సమర్పించని సభ్యలను, సంఘంలో సభ్యులుగా ఉండి చనిపోయిన వారిని, సంఘ పరిధిలో నివాసం లేకుండా మరో గ్రామానికి వెళ్లిన సభ్యులను, సంఘ పరిధిలో రెండేళ్లుగా సంఘంలో ఎలాంటి లావాదేవీలు జరపని సభ్యులను, భూమి లేని సభ్యులను గుర్తించి, వారి సభ్యత్వం రద్దు చేస్తామన్నారు. సంఘం సభ్యులు, సిబ్బంది ఈ మహాజన సభకు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

సీఎం వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ నాయకుల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తడ: రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డును అపవిత్రం చేస్తూ ముఖ్యమంత్రి హెూదాలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం తడ కండ్రిక బజారులోని శ్రీ వెంకటేశ్వర పెరుమాళ్ ఆలయం వద్ద తడ మండల వైసీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల పవిత్రతను స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కిలివేటి సంజీవయ్య సూచనల మేరకు తడ మండల కన్వీనర్ మరియు తడ సర్పంచ్ కేలివి ఆర్ముగం ఆధ్వర్యంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలలో జరిగే పూజల్లో భాగంగా తడ మండలములోని తడ బస్టాండ్ ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడ మండల వైస్ కన్వీనర్లు నందా రెడ్డి, మొలవాయుల రమేష్ రెడ్డి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగరాజు రెడ్డి, డీఏఏబీ మెంబర్ మునీష్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర రెడ్డి, వైస్ ఎంపీపీ చిన్నపన్ రమేష్, తడ మండల యూత్ ప్రెసిడెంట్ అధ్యక్షులు తిరుమలై రెడ్డి, దొరై రెడ్డి, ముస్లీం మైనారటి అధ్యక్షులు సర్దార్, రామాపురం ఎంపీటీసీ సుధాకర్, ఎలయ్య, నిప్పో చంద్రయ్య, దేశంగి, పల్లిపాలెం రాజేష్ మరియు పాల దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

లక్ష్మీ నరసింహ స్వామికి మోహిత్ రెడ్డి పూజలు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పెరుమాళ్లపల్లి లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రాశస్త్యాన్ని నాశనం చేసేలా ఆరోపణలు చేస్తూ భగవంతుని పేరు చెప్పి చేస్తున్న పాపాలను ప్రక్షాళన చేయాలని కొబ్బరి కాయలు కొట్టి వేడుకున్నారు. అంతకు ముందు కూటమి ప్రభుత్వం జగనన్నపై చేస్తున్న కుట్రల నుంచి రక్షించాలని, జననేతగా మళ్లీ జగనన్న అధికారం చేపట్టేలా ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ అర్చన చేయించారు. ఈ కార్యక్రమం లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, మునీశ్వర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలానికి చెందిన స్థానిక ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న హౌసింగ్ ఇళ్లను పూర్తి చేయండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయతీ పద్మ సరస్సు వద్ద జగనన్న లేఅవుట్లో అసంపూర్తిగా ఉన్న హౌసింగ్ ఇళ్లను పూర్తి చేయాలని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మనాభం లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. శనివారం కాలనిలోని ఇళ్లను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో పిడి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఇళ్లను పూర్తి చేస్తే వెంటనే బిల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం దీనిమీద ప్రత్యేక శ్రద్ధ చూపుతుంద న్నారు. ఇటీవల కలెక్టర్ సుమిత్ కుమార్ సందర్శించడం జరిగిం దని, కావున అసంపూర్తిగా ఉన్న ఇళ్లను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ, ఇంచార్జి ఎంపీడీవో లక్ష్మిపతి, ఈవో మణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

భారత యువరక్తపు వేడి సర్దార్ భగత్ సింగ్

విశాలాంధ్ర-కార్వేటినగరం: భారత స్వాతంత్ర్య విప్లవ ఉద్యమకారుడు బ్రిటిష్ వారికి భారత యువరక్తం వేడి రుచి చూపిన వీరుడు భగత్ సింగ్ అని డీ.ఎం.పురం హెచ్.ఎం కేశవులు పేర్కొన్నారు. శనివారం యువ విప్లవ స్వాతంత్ర్య యోధుడు సర్దార్ భగత్ సింగ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. కిషన్ సింగ్, విద్యావతిల పుత్రుడు భగత్ సింగ్ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య కోసం ఢిల్లి వీధుల్లో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచిన విధానాన్ని భగత్ సింగ్ విప్లవ పోరాట విశేషాలను సీనియర్ సోషల్ ఉపాధ్యాయిని హరిత విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వినాయక్, విధా శశాంక్, వెంకట్ సాయి లు భగత్ సింగ్ వేష ధారణతో ఇంక్విలాబ్ జిందాబాద్, వందే మాతరం నినాదాలు చేస్తూ దేశ భక్తిని పురికొల్పారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, తిరుమల రాజు, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి, వెంకట రమణయ్య, ఢిల్లిబాబు, రాములు, రంజిత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంతరం స్వామివారి సేవలో టిటిడి కరెంటు ఉద్యోగులు

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: నిరంతరం అందుబాటులో ఉండే టీటీడీ కరెంట్ లైన్‌మెన్లు శ్రీవారి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో తిరుమలలో ఉన్నటువంటి కరెంటు సంబంధించి అను నిత్యం ఎక్కడా కూడా కరెంటు సమస్య లేకుండా చూస్తున్నారు శ్రీవారు బ్రహ్మోత్సవాలు తరుణంలో లైటింగ్‌తో కూడిన అందాలను సమకూరుస్తూ బాలాజీ నగర్లో ఎక్కడా కూడా కరెంటు కోత లేకుండా చూస్తున్నటువంటి లైన్‌మెన్‌లను భక్తులు అటు తిరుమల స్థానికులు అభినందించారు.

భక్తుల మనోభావాలను కాపాడండి

వైయస్సార్ సిపి నాయకులు గుడిలో ప్రాయశ్చిత్తం పూజలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన పాపానికి వైఎస్ఆర్సిపి నేతలు మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రాయశ్చిత్తం పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గం జేసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు అధ్యక్షతన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ప్రపంచ ఖ్యాతి గాంచిన తిరుమల లడ్డు వెంకన్న భక్తులకు ఎంతో పవిత్రమైనది అయితే ఇప్పుడు ఆ లడ్డు వివాదాస్పదంగా మారిందన్నారు. లడ్డు తయారీలో నెయ్యి కల్తీ జరిగిందన్న విధానంపై వివాదం నడుస్తున్నదన్నారు. లడ్డు తయారీలో జంతువుల కొవ్వుతో తయారీ జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది అన్నారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన పాపానికి ప్రక్షాళన కోరుతూ నేడు వైఎస్ఆర్సిపి నాయకులు మండల కేంద్రంలో ఉన్న దేవాలయాలతో పాటు గ్రామీణ ప్రాంతంలో ఉన్న గుడిలో ప్రాయశ్చిత్తం పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ రెడ్డి, రవి రెడ్డి, మునిరత్నం నాయుడు, గురునాథం, కిరణ్ యాదవ్, సర్పంచ్ ప్రసాద్, అమర లింగయ్య, ముని కృష్ణయ్య, దేవదాస్ రెడ్డి, కార్యకర్తలు నాయకులు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఉన్నత లక్ష్యాలు విద్యతోనే సాధ్యమని శతావధాని ఆముదాల మురళి, అమృత భారతీయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ రెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని కల్లివెట్టు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చిత్తూరు అమృత భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుమారు 170 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిలో భాగంగా ఒక్కొక్కరికి ఐదువందల రూపాయలు విలువచేసే ప్యాడ్, జామెంట్రీ బాక్సు, 5 పెన్నులు, శతక పద్యాలు వ్యక్తిత్వ వికాస పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోపాటు, క్రమశిక్షణ, సంస్కారం, విలువలను ఉపాధ్యాయులు మాత్రమే నేర్పుతారని, వారి అడుగుజాడల్లో నడుస్తూ విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అమృత భారతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూర్ణిమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, వేణుగోపాల్, సురేష్ బాబు, ఒబ్బుదేవి ప్రసాద్, మాధవీలత, దాసు, దేవేంద్ర, లక్ష్మయ్య, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణం

రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. వెంకటరత్నం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి కార్పొరేషన్, గాలి వీధి రాస్ పొదుపు సంఘాల మహిళలు బొమ్మగుంటలోని శ్రీపద్మావతి ప్రార్థన మహిళా మండలి నందు అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ సామూహికంగా అందరూ కలిసి ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల లోక ప్రాప్తి, కుటుంబాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. సృష్టికి మూలమైనటువంటి మహిళలు సామూహికంగా వ్రతాలు, పూజలు చేయడం ద్వారా సమ సమాజ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శ్రీ పద్మావతి ప్రార్థన మహిళా మండలి అధ్యక్షులు మహాలక్ష్మి మాట్లాడుతూ రాస్ చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలు ముఖ్యంగా మహిళల్లో చైతన్యం కోసం మహిళా సాధికారత లక్ష్యంగా వీరి కృషి అభినందనీయమన్నారు. రాస్ జాయింట్ సెక్రెటరీ మమతా మాట్లాడుతూ మహిళలందరి కోసం లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణం చేయడం మంచిదని, వేదాలు, ఉపనిషత్తులను అనుసరించి కళ్యాణం లో ఉండే వివిధ క్రతువులను మహిళలకు వివరించి పూజించడం సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడం వాటిపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అనంతరం నిరుపేదలను గుర్తించి వారికి ట్రై సైకిల్, చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు, సిబ్బంది వాణి, నాగరాజు, లీలా కుమారి, క్లస్టర్ లీడర్లు నగిన, విజయమ్మ, శారద, ముంతాజ్, హసీనా, 350 మహిళలు పాల్గొన్నారు.

ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పిద్దాం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నెరబైలు గ్రామములో ర్యాలీ నిర్వహించ డం జరిగింది. డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కుక్క కాటు చాలా ప్రమాదకరమని సమయానికి టీకాలు వేయించుకోవాలని లేదంటే ప్రమాదానికి గురి అవుతారని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడం అని అన్నారు. ముఖ్యంగా ర్యాలీలో వేయిద్దాం వేయిద్దాం పెంపుడు కుక్కలకు టీకాలు వేయిద్దాం, కుక్క కాటు ప్రమాదకరం, కుక్కల గుంపుతో సామాజిక దూరం పాటిద్దాం, రేబిస్ వ్యాధి సరిహద్దులు విచ్ఛిన్నం చేద్దాం, మన ముఖ్య లక్ష్యం రేబిస్ వ్యాధి మరణాలు లేకుండా చేద్దాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ చైతన్య, ఆరోగ్య విస్తరణాధికారి నరసింహ ప్రసాద్, సూపర్వైజర్ ముని లక్ష్మి, ఎంఎల్హెచ్‌పి అలేఖ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వరదరాజస్వామి దేవస్థానం నందు నేదురుమల్లి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతు లను, వెంకటేశ్వరస్వామి ప్రసాద మైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరిగిన ట్లుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్లుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలలో జరిగే పూజల్లో భాగంగా వెంకటగిరి టౌన్ నందు శ్రీ వరదరాజ స్వామి దేవస్థానం ఆలయంలో వెంకటగిరి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలతో కలిసి తిరుపతి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పూజలు నిర్వహించారు.

కుష్ఠు వ్యాధి పై అవగాహన

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కుష్ఠు మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పిచ్చాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని కీలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి డాక్టర్ హమీద్ ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి, డయేరియా మరియు ఇతర సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ శరీరంపై స్పర్శ లేని మచ్చలు, పొడలు లావుగా మారిన నొప్పితో కూడిన నరాలు, బొడిపెలు నొప్పిలేని పుండ్లు, చెవి తమ్మెలు మందంగా మారి ఉండడం ముఖంపై నూనె రాసినట్లు జిడ్డుగా నిగనిగలాడే చర్మం ఉండడం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే కుష్ఠు వ్యాధి లక్షణాలుగా అనుమా నించాలని వ్యాధి నిర్ధారణ కొరకు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. కుష్ఠు వ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన మందులు మరియు శస్త్ర చికిత్స లు ఉచితంగా అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా డయేరి యా వ్యాధి నియంత్రణ కొరకు విస్తృత ప్రచారము నిర్వహించ బడుతున్నందున ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని, నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొద్దు నిద్రలో ఆర్‌అండ్‌బి అధికారులు..

హరించుకపోతున్న వృక్షాలు

విశాలాంధ్ర-పెనుమూరు: పెనుమూరు మండలంలో. చిత్తూరు నుండి. పెనుమూరు వరకు రోడ్డు ఇరువైపులా ఉన్న చింత చెట్లు. రాత్రికి రాత్రే. హరించిపోతున్నట్లు. ప్రజలు వాపోతున్నారు. అలాగే. పెనుమూరులో ఎవరైనా చనిపోతే ఇల్లు కట్టుకోవడానికి అడ్డంగా ఉన్న అంగడికి అడ్డంగా ఉన్న చింత చెట్లను రాత్రికి రాత్రే కొసేసి దాని నామరూపాలు లేకుండా ఇటుక బట్టీల వారు తీసుకొని వెళ్ళిపోతారు. ఆ స్థలంలో ఎవరికీ అనుమానం రాకుండా మట్టిని నింపేస్తారు. 100 సంవత్సరాలు కలిగిన చింత చెట్లను పూర్తిగా అడ్రస్ లేకుండా చేసేస్తారు. ఇలాంటి వాటి మీద ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం పెనుమూరు జూనియర్ కాలేజ్ ఎదురుగా ఉన్న 100 సంవత్సరాలు వయస్సు కలిగిన చింత చెట్లును రాత్రికి రాత్రే పూర్తిగా తీసేసి ఆ స్థలములో ఎవరో తెలుసుకునే దానికి వీలుకాకుండా ఎర్ర మట్టి నింపేశారు. వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కస్తూరి చందన అలంకారం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీమద్వెంకట రామమూర్తి స్వామివారి ఆలయంలో అత్యంత వైభవముగా నిర్వహిస్తున్న పెరటాశి మాసం వేడుకల్లో భాగంగా రెండవ శనివారంను పురస్కరించు కొని స్వామి వారికి కస్తూరి చందన అలంకారం చేశారు, పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయం వద్ద తెల్లవారుజాము నుండి బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వర్ణ వర్ణపు రంగులోని చందనంపై చెమికీలు అద్ది స్వామి వారి ప్రభకు చుట్టూ తులసి ఆకులతో అలంకరించిన ఆకర్షణీయమైన అలంకరణ నడుమ స్వామి వారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఆలయం వద్ద అన్నప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు వినుకొండ అనంతకుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు.

జలమయమైన బోడిపాటి వారి పల్లి రోడ్డు

విశాలాంధ్ర-రొంపిచెర్ల: రొంపిచెర్ల, బోడిపాటి వారి పల్లెకు వెళ్లే మార్గం పూర్తిగా నీరుతో నిండిపోయింది. ఎస్సార్ పెట్రోల్ బంక్ నుంచి సుమారు అర్థ కిలోమీటర్ దూరం తారు రోడ్డు పూర్తిగా గుంతల ఏర్పడ్డాయి. వాహనదారులు, పాదచారులు, రోడ్డు మీద పోలేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రోడ్డుపై వేసిన తారు మొత్తం కొట్టుకుపోయింది. దీంతో చిన్నపాటి వర్షానికి గుంతల నిండా నీరు నిండిపోతుంది. దీంతో లక్ష్మీనారాయణ కాలనీ, ప్రజలు బోడిపాటి వారి పల్లి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకొని బోడిపాటి వారి పల్లికి రోడ్డు వేయాల్సిందిగా ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వేయాల్సిందిగా కోరుతున్నారు.

ఊరందూరులో 'స్వచ్ఛత హి సేవ'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మల విసర్జనపై అవగాహన కల్పించారు. చెట్లను నరికి వేస్తే కలిగే దుష్పరిణామాలు కూడా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి వివరించారు. పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. పాఠశాల చుట్టూ 200మీటర్లలో పొగాకు ఉత్పత్తులను అమ్మకుండా ఉండేలా చర్యలు తీసుకోవడానికి దుకాణ నిర్వాహకులను ఆదేశించారు. పొగాకు ఉత్పత్తులను సేవించడం ద్వారా మద్యం సేవించడం ద్వారా కలిగే దుష్పరిణామాలను విద్యార్థులు, గ్రామస్తులకు వివరించారు.

మన ఇల్లు - మన గౌరవంపై లబ్ధిదారులకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణశాఖ ఆదేశాల మేరకు మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ సమీపంలో గల హౌసింగ్ కాలనీలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంపై లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో అబ్దుల్ రహీం మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో సొంత స్థలం ఉన్నవారికి గతంలో ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరయ్యాయని అయినా ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేయలేదని త్వరితగతిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు డ్వాక్రా సంఘాలలో ఉన్న సభ్యులకు ఇళ్ల నిర్మాణాల కొరకు పొదుపు ఖాతాల నుండి రుణాలు కూడా మంజూరు చేస్తారని ఆ డబ్బుతో పనులను ప్రారంభించాలన్నారు. సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలతోపాటు గృహాలను కూడా మంజూరు చేసిందని అయితే లబ్ధిదారులందరూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణపు పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కోగిలేరు చెందిన ముగ్గురు లబ్ధిదారులతో పొదుపు సంఘాల నుండి నగదు అప్పుగా తీసివ్వాలని కోరడంతో ఎంపీడీవో సంబంధిత పొదుపు ఖాతాల నుండి నగదు వారికి అప్పుగా మంజూరు చేయాలని సంఘమిత్రకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చిన్న రెడ్డమ్మ హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ సచివాలయ సిబ్బంది వనజ నజీర్ భాష జ్యోతిస్వరూప్ వాణి టెక్నికల్ అసిస్టెంట్ పల్లవి అజిత మాజీ సర్పంచ్ శివయ్య నాయకులు నాగేశ్వరరావు వెంకటరమణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలల్లోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

విశాలాంధ్ర-వి.కోట: మండలంలో హౌసింగ్‌లో పి.యం.ఎ.వై (యు) పథకంలో లబ్ధిదారులు వివిధ దశల్లో నిలిపివేసుకున్న ఇళ్లను 2025 మార్చి 31 వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని ఆపై పూర్తి కాని ఇళ్లకు ప్రభుత్వం నుండి డబ్బులు అందే అవకాశం ఉండదని ఎంపీడీఓ మహమ్మద్ రఫీ అన్నారు. అంతే కాక ఈ పథకంలో లబ్ది పొందిన వారు కొత్త ప్రభుత్వంలో లబ్ధి పొందేందుకు అవకాశం ఉండదన్నారు. మండలంలో శనివారం మన ఇల్లు-మన గౌరవం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 25 సచివాలయాల పరిధిలో వీఆర్వోల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించే దిశగా ప్రతి ఒక్క లబ్ధిదారులు వివిధ దశల్లో ఆగిన ఇళ్ల పనులు పూర్తి చేసుకోవాలని కోరారు. అందుకు గాను ఎన్ఆర్ఈజిఎస్ నుండి 90 రోజుల ఉపాధి, స్వయం సహాయక సంఘాల నుండి ఆర్థిక సహాయం ఉంటుందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రామచంద్ర, వి.కోట పంచాయతీ కార్యదర్శి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నేతలు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -చిత్తూరు: వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గం వైస్సార్‌సీపీ ఇంచార్జ్ ఎంసీ విజయానంద రెడ్డి ఆధ్వర్యంలో కట్టమంచి లోని వరదరాజా స్వామి ఆలయానందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వము భగవంతున్ని పేరు చెప్పి చేస్తున్న పాపాలను ప్రక్షాళన చేయాలని వైస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి కొబ్బరికాయలు కొట్టి భగవంతుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఓఎంఎస్ఐ ఈసీ మెంబర్ డాక్టర్ ధరణి చౌదరి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఏఓఎంఎస్ఐ (అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మ్యాక్సీల్లో ఫెషల్ సర్జన్ ఆఫ్ ఇండియా) ఈసీ మెంబర్ గా తిరుపతికి చెందిన ప్రముఖ ఓరల్ అండ్ మ్యాక్సీల్లో ఫెషల్ సర్జన్ డాక్టర్ కిలారి ధరణి చౌదరి వరుసగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోల్ లో జరుగుతున్న16 రాష్ట్ర సదస్సులో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రం నుంచి విచ్చేసిన ఏఓ ఎంఎస్ఐ ఐ సభ్యులు ఆయన్ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం విశాఖపట్నంలో జరగబోతున్న 49వ జాతీయ సదస్సుకు నిర్వహణ సభ్యునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ధరణి చౌదరి మాట్లాడుతూ నోటి క్యాన్సర్, రోడ్డు ప్రమాదాలు జరిగి మొహంలో ఏర్పడేటువంటి గాయాలు, దవడ ఎముకులు సంబంధించినటువంటి చికిత్సలపై ప్రజల్లో అవగాహన కల్పించి వారికి అందవలసిన వైద్యంకు సంబంధించి ప్రజలను ఎప్పటికప్పుడు తన వంతుగా చైతన్య పరుస్తానని తెలియజేశారు. ఈ చికిత్సలన్ని ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా అందేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. మానవునిలో అతి ముఖ్యమైన అవయవాలు అయిన నోరు, ముఖం, దవడ, చికిత్స నిపుణులకు సంబంధించిన సంఘానికి డాక్టర్ ధరణి చౌదరి ఎన్నిక కావడం పట్ల రాష్ట్రానికి చెందిన పలువురు డాక్టర్లు, తిరుపతిలోని పలువురు వైద్యులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలిపారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీమద్ వెంకట రామమూర్తి స్వామి వారి ఆలయము నందు రెండవ శనివారం పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని మిట్ట నారాయణరెడ్డి, మిట్ట వెంకటరమణమ్మ, కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐతా శ్రీధర్, భగవాన్ దాస్, కాకి శ్రీరామ్ మూర్తి, కొండూరు వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యానికి పాడి ఆవు మృతి

విశాలాంధ్ర-కార్వేటి నగరం: కార్వేటినగరం కోట దళిత వాడ గ్రామం వద్ద తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగిలి పాడావు శనివారం మృతి చెందిందని ఆ గ్రామవాసులు తెలిపారు. తక్కువ ఎత్తులోనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడం వల్ల విద్యుత్ ప్రమాదం జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందు తున్నారు. విద్యుత్తు అధికారులపై తీసుకుని బాధ్యత పాడి రైతు సుశీలమ్మకి న్యాయం చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి వద్ద అర్థగంట పాటు కోట దళిత గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగింది. అనంతరం ఏఎస్ఐ మునికృష్ణ, విద్యుత్తు అధికారులతో అనంతరం న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో కోటర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడే రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లో ఆదివారం జరుగు రక్తదాన శిబిరం మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న రోటరీ హాల్ ఆవరణములో జరుగును. కావున రక్త దాతలు వారి తోటి రక్తదాతలు ప్రోత్సహించి, ఈ రక్తదాత కార్యక్రమంలో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహించి ఈ రక్తదాన శిబిరమును విజయవంతముగా జరుపుటకు మీ సహాయ సహకారాలు అందించవల సిందిగ కోరుతున్నామనిసుంకర ప్రతిమ తెలిపారు.

పంచాయతీ కార్మికుల దీక్ష విరమణ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పిచ్చాటూరు మండల కేంద్రంలో 12 రోజులుగా ఏఐటియుసి అధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న ఏపీ స్వచ్ఛభారత్ పంచాయితీ కార్మికులు రిలే నిరాహార దీక్ష విరమించడం జరిగింది. పంచాయతీ కార్మికులకుఇవ్వవలసిన పెండింగ్ జీతం 15వ ఆర్థిక సంఘం నిధులనుండి దశలవారీగా ఇస్తామని అప్పలరాజు కండ్రి పంచాయతీ 55 కుటుంబాలు 120 మంది ఓటర్లు ఉన్నారని పంచాయతీ ఆదాయం చాలా తక్కవని ఇతర పంచాయతీ లాగా 15 ఆర్థిక సంఘం నిధులు కాకుండా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వలేమని పంచాయితీ సర్పంచ్ ఏం గీత తెలియజేశారని. అధికారుల ఆదేశాల మేరకు ఎం.జ్యోతి శ్రీనివాసులు పంచాయతీ కార్మికులకు ఒక్కొక్కరికి ఒకటిన్నర నెల జీతం అందజేయడం జరిగిందని. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాధా రాణితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డి అధికారి పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్ ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ గౌరవా ధ్యక్షులు ఆంబాకం చిన్న రాజ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఏపీ స్వచ్ఛభారత్ పంచాయితీ కార్మికుల యూనియన్ ఏం అన్నాదొరై, ఏఐటీయూసీ నాయకులు ముని చంద్ర కార్మికులు జ్యోతి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట ఆర్డీవోగా కిరణ్మయి

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట ఆర్డీవోగా ఈతమాకుల కిరణ్మయి శనివారం బాధ్యతలు చేపట్టారు. వారికి ఏవో రవికుమార్ పుష్పగు చ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కె.ఆర్. ఆర్.సి డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా సూళ్లూరుపేట ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టారు. సులూరుపేట ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న చంద్రముని జీఏడికి రిపోర్ట్ చేశారు. సూళ్లూరుపేట తాసిల్దార్ నరసింహారావు, ఆర్డీవోకి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సోమల: సోమల మండలంలోని చింపి రెడ్డిపల్లి గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లుగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ నాయుడు గురు వారం గుండెపోటుతో మర ణించిన విషయం తెలిసిందే. విదేశాలలో ఉన్న మృతుడి పిల్లలు శుక్రవారం సాయంత్రం స్వగ్రామానికి చేరుకోగా శనివారం అంత్యక్రియలు నిర్వహిం చారు. అంత్యక్రియలకు హాజరైన ఎంఈఓలు శ్రీరాములు, శివ రత్నమ్మ మృతుడి అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరఫున 25వేల రూపాయల నగదును అందజేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది, యుటిఎఫ్, ఎస్టియు నాయకులు పాల్గొన్నారు.

హిందుస్థాన్ పెట్రోలియం ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం

విశాలాంధ్ర-వి.కోట: మండలంలో ఇటీవల విష జ్వరాలు, డెంగ్యూ వంటి విపత్కర పరిస్థితి ని దృష్టిలో ఉంచుకుని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తరఫున ధర్మపురి రిసీవింగ్ స్టేషన్ విడిపిఎల్ జి. కిషోర్ సంస్థ సిబ్బంది తో మేజర్ పంచాయతీ వి. కోటలో స్వచ్ఛతా – హి – సేవా అనే కార్యక్రమం లో భాగంగా బంగ్లా చేను, ముదిమడుగు, భారత్ నగర్, సాయిగార్డెన్స్ తదితర ప్రాంతాల్లో జేసిబిల సాయంతో చెత్తను తొలగించి ట్రాక్టర్ల ద్వారా తరలించారు కార్యక్రమాన్ని హెచ్పిసియల్ ఏరియా కో – ఆర్డినేటర్ శివ శంకర్, పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ పర్యవేక్షించారు.

పిల్లల భవిష్యత్తు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

విశాలాంధ్ర-సోమల: సోమల మండలంలోని కళాశాలలో చదువుతున్న తమ పిల్లల భవిష్యత్తు వారి అభివృద్ధిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు కోరారు. శనివారం కళాశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పురోగతిపై తల్లిదండ్రులకు ప్రోగ్రెస్ రిపోర్టును చూపించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తమ సబ్జెక్టు పై పిల్లలు ఎలా చదువుతున్నారు వారి స్థాయి ఏ విధంగా ఉంది అన్న వివరాలను తల్లిదండ్రులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులకు సేవా భావాన్ని కూడా నేర్పిస్తూ సమాజంలో పేద ప్రజలకు ఆపదలో ఉన్నవారికి ఏవిధంగా సేవ చేయాలి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి అన్న విషయాలను కూడా నేర్పిస్తున్నామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గౌతమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలో జిల్లా స్థాయికి ఎంపిక



విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణవనం మండల ఉన్నత బాలుర పాఠశాల నందు నాగలాపురంలో కబడ్డీ పోటీలో విజయం సాధించిన నారాయణవనం విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఈ సందర్భంగా వ్యాయము ఉపాధ్యాయులు (పిటీ మాస్టర్) టి.సదాశివన్ జయ ప్రకాష్ వీరీ ఆధ్వర్యంలోని నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాల నందు తొమ్మిదో తరగతి పదో తరగతి వీరులో క్రీడల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులను ఎంపిక చేసుకొని సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం హైస్కూల్లో జరిగిన కబడ్డీ పోటీలు గెలుపొందిన వారిని తిరుపతి జిల్లా స్థాయికి ఎంపిక చేశారు వ్యాయము ఉపాధ్యాయుడు టి.సదాశివన్ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ నైపుణ్యం కలిగి మెరుగు పరచాలని ఆలోచనతో అన్ని క్రీడా పోటీల్లో రాణిస్తున్నారు విద్యార్థులు కూడా విద్యార్థి తల్లిదండ్రులు కూడా హర్షించారు.

ఎస్సీ, ఎస్టీ సమావేశాలు పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పలమనేరు: ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు అన్ని మండలాల్లో తహసిల్దార్ అధ్యక్షతన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు వహించాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, మణి, పార్థసారథి డిమాండ్ చేశారు. అందులో భాగంగా శనివారం గుర్రం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గంగవరం, పలమనేర్ మండలాల తహసిల్దారులకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, కులవ్యక్ష, అంటరానితనం, కులాంతర వివాహాలు నిరాకరణ, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు పటిష్టంగా అమలు పరచాలని గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను ప్రారంభ దశలో హడావుడి చేసిన అధికారులు కాలక్రమేనా వాటిని మరుగున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల మండల స్థాయిలో ఎస్సీ ఎస్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో మానిటరింగ్ కమిటీ సమావేశాలు, నెల చివరన ఎస్సీ లేక ఎస్టీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం జరపాలని ఉన్నప్పటికీ గత ఐదు సంవత్సరాలు నుండి ఎక్కడ జరిపిన దాఖలాలు లేవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, శివన్న, మనోహర్, ఆనంద, శ్రీనివాస్, రాజామణి, పాల్గొన్నారు.

జాషువా సాహిత్యాన్ని చదివించాలి: తులసినాథం నాయుడు

విశాలాంధ్ర-గంగవరం: కవికోకిల గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి యువత చేత చదివించాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు అన్నారు. శనివారం మండలంలోని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ…. జాషువా రచించిన సత్యహరిశ్చంద్ర, గబ్బిలం, ఫిరదౌసి, శిశువు, గాంధీజీ నేతాజీ కాందిశీకుడు, తెలుగుతల్లి, క్రీస్తు చరిత్ర లాంటి రచనలను నేటి విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజుకంటే కవి గొప్పవాడని చాటిన ధీశాలి, ఛీత్కారాలు పొందిన చోటనే సత్కారాలు అందుకున్న నవయుగ కవిచక్రవర్తి జాషువా అని కొనియాడారు. పద్మభూషణ్ బిరుదుతో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఘనంగా సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు "దామోదరం, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు జాషువా రాసిన పద్యాలను ఆలపించారు.

రుణాలు సక్రమంగా చెల్లించని బకాయిదారులపై చట్టపరంగా చర్యలు

విశాలాంధ్ర-చంద్రగిరి: నరశింగాపురం రైతు సేవా సహకార సంఘంలో రుణాలు పొంది సక్రమంగా చెల్లించని బకాయిదారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ మావిళ్ళరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండలంలోని నరశింగాపురం రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ మావిళ్ళరెడ్డి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన వార్షిక సర్వ సభ్య సమావేశం జరిగినది. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిజిస్ట్రార్, పర్సన్ ఇన్చార్జ్ ఉమాపతి మాట్లాడుతూ వార్షిక సంఘ జమా- ఖర్చులపై చర్చించారు. జిల్లా సహకార ఆడిట్ విభాగం జారీ చేసిన 2023–24 వార్షిక నివేదికపై చర్చించారు. ఇందులో జమా-ఖర్చులు, ఆస్తి-అప్పుల పట్టిక, లాభ-నష్టములపై ఆడిట్ సలహాలపై చర్చించారు. 2024 ఏప్రిల్ 1 నుండి ఇప్పటి వరకు సంఘ పాలక వర్గ సమావేశంలో చేసిన తీర్మానాలపై చర్చించి, ఆమోదించారు. ఋణాలను సక్రమంగా చెల్లించని బకాయిదారులపై చట్టపరమైన చర్యలను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఫీల్డ్ సూపర్వైజర్ ఎం. సుబ్రమణ్యం, బ్యాంక్ మాజీ చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, రైతులు సుబ్రమణ్యం యాదవ్, నరశింహారెడ్డి, ప్రభాకర్ నాయుడు, ఇండియన్ బ్యాంక్ విశ్రాంత మేనేజర్ శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయస్వామి ఆలయంలో వైసీపీ నాయకుల పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: స్థానిక అభయ ఆంజనేయస్వామి ఆలయంలో వైసీపీ నాయకులు విశేష పూజలు నిర్వహించారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి పిలుపుమేరకు పూజలు చేస్తున్నట్లు వారు వివరించారు. తిరుమల తిరుపతి కల్తీ చేసిన అసలైన నిందితులను శిక్షించాలని సిబిఐ ఆధ్వర్యంలో విచారణ జరపాలని రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు డిమాండ్ చేశారు. అనంతరం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ సర్పంచులు కృష్ణారెడ్డి ఓబుల్ రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ రవిచంద్ర రెడ్డి మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి లక్ష్మీ నరసయ్య వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుగంగ కాలువలో పడ్డ జింక

విశాలాంధ్ర-తొట్టంబేడు: దాహం తీర్చుకోవడానికి వచ్చిన ఓ జింక ప్రమాదవశాత్తు తెలుగు గంగ కాలువలో పడిన ఘటన తొట్టంబేడు మండలం లక్ష్మీపురం వద్ద శనివారం జరిగింది. ఇది గమనించిన కొందరు జింకను బయటకు తీసి కాపాడారు. ఈ విషయం తొట్టంబేడు పోలీసు, అటవీశాఖ అధికారులకు తెలియచేశారు. పోలీసులు, అటవీశాఖ అధికారులు అక్కడకు చేరుకుని జింకకు ప్రథమ చికిత్స చేయించి జింకను కాపాడిన లక్ష్మీపురం గ్రామస్థులను అభినందించారు.

అక్టోబర్ 1న 99 శాతం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపల్ పరిధిలో సామాజిక భద్రత పింఛన్ లను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అక్టోబర్ 1వ తేది ఉదయం 6:00 నుండి సాయంత్రం 6 గంటలలోపు 99 శాతం పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందికి, క్లస్టర్ ఇన్చార్జ్ లకు మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ ఆదేశాలు జారీచేసారు. ఇప్పటికే రూట్ మ్యాపింగ్ చేయడం జరిగిందని, క్లస్టర్ ఇన్చార్జిలు వారికి కేటాయించిన మార్గాల్లో అక్టోబర్ ఒకటో తేదీ సాయంత్రం లోపు 99 శాతం ఎన్టీఆర్ సామాజిక పించన్ లను పంపిణీ చేయాలని ఆదేశించారు. అందువల్ల పెన్షన్ దారులు అక్టోబర్ ఒకటో తేదీ ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వారి ఇంటి వద్ద ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఏ5 హొటల్‌కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు

విశాలాంధ్ర-చిల్లకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టూరిజం శాఖ వారు, ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా, పర్యాటక రంగంలో వివిధ విభాగాలలో సేవలు అందించిన హొటళ్ళకు మరియు రెస్టారెంట్ విభాగంలో వరుసగా మూడవసారి అవార్డు లభించిందని ఏ5 హొటల్ మేనేజింగ్ డైరెక్టర్ బద్రి గిరి శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ అవార్డు శుక్రవారం సాయంత్రం విజయవాడలో శిల్ప కళావేదికలో జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమక్షంలో అవార్డు తీసుకోవడం ఎంతో సంతోషంగా మరియు గర్వంగా ఉందని బద్రి గిరి ఆనందోత్సాహంతో ప్రకటించారు. 2019 లో స్థాపించి గూడూరు మరియు నెల్లూరు పరిసర ప్రాంతాల లో వారికి అందుబాటులో ఉంటూ మారుతున్న కాలంతో పాటూ వినూతనమైన ఒరవడితో అన్ని విధాలుగా అందుబాటు లో ఉంటూ రెస్టారెంట్, హొటల్ రూములు, స్విమ్మింగ్ పూల్, ఆటలు ఆడుకునే అవకాశాలు మరియు వివాహాలు, పుట్టినరోజు వేడుకలు, సమావేశాలకు అందుబాటులో కళ్యాణ మండపం, హాల్సు ఉండటం అదికూడా జాతీయ రహదారిపై సుమారు 4 ఎకరాల్లో సువిశాలంగా అన్ని వసతు లతో భారీ పెట్టుబడి పెట్టి, నాణ్యత పరంగా ఎక్కడా రాజీ పడకుండా ముందుకు పోతున్నామన్నారు. ఈ సమావేశంలో సిబ్బంది విహారి మెరుగు, జయంత్, విజయ్ కన్నన్ మరియు ప్రధానచెఫ్ రంజిత్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పేదలకు చేరవేయాలి

విశాలాంధ్ర-వాకాడు: మండల పరిధిలోని కల్లూరు గ్రామ పంచాయతీ గ్రామ సభలో పేదలకు అందవలసిన పథకాలు వారికి చేరవేయాలని టిడిపి నాయకులు దువ్వూరు జనార్దన్ రెడ్డి అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు మంజూరయ్యే ఇళ్ల స్థలాలు నిజమైన పేదవాడికి చేరవేయాలని తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయంతోనే ప్రతి గ్రామం అభివృద్ధి జరగాలని అధికారులను జనార్దన్ రెడ్డి కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల ఎంపీడీవో మనోహర్ గౌడ్ మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి చెప్పినట్లు అర్హులైన పేదలను గుర్తించి ప్రభుత్వ పథకాలను వారికి చేరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

పంట పొలాలపై ఏనుగుల దాడి

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం పది పట్ల బైలు గ్రామపంచాయతీ పుల్లవాండ్లపల్లె గ్రామ సమీపంలోని పంట పొలాలపై శుక్రవారం రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసి మామిడి తోటను, వరి పంటను ధ్వంసం చేశాయి. వారం రోజుల నుండి తమ పంట పొలాలపై ప్రతిరోజూ ఏనుగుల గుంపు దాడులు చేస్తున్నాయని ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడంలేదని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్టోబర్ 1న తిరుమల ఆలయంలో బ్రహ్మోత్సవ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- శ్రీవారి ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన,
- విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు
- విఐపి బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలు సెప్టెంబర్ 30న ఆమోదించబడవు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరగనున్న దృష్ట్యా, అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబడుతుంది.ఆ రోజు అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది.తమిళంలో, కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే భక్తుడు తిరు అంటే "శ్రేష్ఠం", మంజనం అంటే "స్నానం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమం.ఈ సమయంలో అన్ని దేవతా మూర్తులను మరియు ఇతర వస్తువులను గర్భగుడి నుండి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన "పరిమళం" అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారు. శ్రీవారి ప్రధాన మూర్తికి కూడా ఒక తెల్లని వస్త్రాన్ని కప్పి ఉంచుతారు.ఈ మొత్తం కార్యాచరణ ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఒక మహా యజ్ఞం లా జరుగుతుంది. తర్వాత ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల దేవతలు, దీపం మరియు ఇతర పూజ వస్తువులను మరల లోనికి తీసుకొస్తారు . అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పిస్తారు.ఈ యావత్ కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించబడుతుంది. సంవత్సరానికి నాలుగు సార్లు ఈ వైదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి మరియు వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం నాడు ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ .వి ఐ పి బ్రేక్ దర్శనం రద్దు టీటీడీ అక్టోబర్ 1న విఐపి బ్రేక్ దర్శనాన్ని (ప్రోటోకాల్ విఐపిలు మినహా) రద్దు చేసింది. కనుక సెప్టెంబర్ 30న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. భక్తులు దీనిని గమనించి టీటీడీ కి సహకరించవలసిందిగా మనవి.

తిరుమలలో డిక్లరేషన్ బోర్డులతో రాజకీయం చేశారు

- ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల పర్యటనను టీడీపీ నేతలు రాజకీయం చేశారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆరోపించారు. జగన్ వస్తున్నారనగానే ఎప్పుడూ లేని విధంగా తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు పెట్టారని ఆయన అన్నారు. జగన్ పర్యటన రద్దు అయ్యిందని తెలియగానే ఆ బోర్డులను తొలగించారని ఎంపీ పేర్కొన్నారు. ఇది రాజకీయం కాదా? అని ఆయన నిలదీశారు.తిరుమల ప్రసాదంపై సీఎం చంద్రబాబు నాయుడు అపవిత్రమైన కామెంట్స్‌ను నిరసిస్తూ, వైసీపీ పిలుపు మేరకు తిరుపతిలో నిర్వహించిన సంప్రోక్షణ కార్యక్రమంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ అధికారులు తిరుమల స్వామి వారికి సేవ చేస్తున్నారా? లేక చంద్రబాబుకు చేస్తున్నారా? అని నిలదీశారు.చంద్రబాబు, ఆయనకు సంబంధించిన నాయకుల మనసులు కళంకితమై తిరుమల లడ్డూ ప్రసాదంపై అపచార మాటలు మాట్లాడారని ఎంపీ ఆరోపించారు. కావున పాప ప్రక్షాళన కోసం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతృత్వంలో పూజలు నిర్వహిస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. తిరుమల ప్రసాదంపై అబద్ధాలు ప్రచారం చేసిన వాళ్లందరికీ దేవదేవుడు ఖచ్చితంగా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

తుమ్మలగుంటలో..అక్టోబర్ 3 నుంచి

కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు

- శరవేగంగా కొనసాగుతున్న ఉత్సవ ఏర్పాట్లు
- ఏలాంటి లోటు పాట్లు లేకుండా జరపాలని ఆదేశం
- బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై చెవిరెడ్డి సమీక్ష



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. శనివారం ఆలయం వద్ద కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లను శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఆలయంతో పాటు స్వామి వారి వాహనం విహరించే అన్ని ప్రాంతాల్లో బ్రహ్మోత్సవ కళ ఉట్టిపడేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన ఏర్పాట్లు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఆలయం వద్ద చలువ పందిరిలు, రంగుల ముగ్గులతో ఎంతో అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఆలయంతో పాటు గ్రామం రంగు రంగుల విద్యుత్ తీగలతో కటౌట్లతో దేదీప్యమానంగా విరాజిల్లే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల వివరాలు ఈనెల 3వతేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే అంకురార్పణతో పాటు సేనాధిపతి ఉత్సవం, 4వ తేదీ ఉదయం 6గంటలకు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 4వతేదీ రాత్రి 7 గంటలకు పెద్ద శేష వాహనం, 5వ తేదీ ఉదయం 7గంటలకు చిన్నశేష వాహనం, రాత్రి 7గంటలకు హంస వాహనం, 6వ తేదీ ఉదయం 7గంటలకు సింహ వాహనం, రాత్రి 7గంటలకు ముత్యపు పందిరి వాహనం, 7వతేదీ ఉదయం 7గం" కల్పవృక్ష వాహనం, రాత్రి 7గం" సర్వభూపాల వాహనం, 8వ తేదీ ఉదయం 7గం" మోహినీ అవతారం, రాత్రి 7గం" గరుడ వాహనం, 9వ తేదీ ఉదయం 7గం" హనుమంత వాహనం, రాత్రి 7గం" గాజ వాహనం, 10వ తేదీ ఉదయం 7గం" సూర్య ప్రభ వాహనం, రాత్రి 7గం" చంద్రప్రభ వాహనం, 11వ తేదీ ఉదయం 7గం " రథోత్సవం, రాత్రి 7గం" అశ్వవాహనం, 12వ తేదీ ఉదయం 6గంటల నుంచి 9 గంటల వరకు చక్రస్నానం, రాత్రి 7గం" ధ్వజారోహణంతో ఉత్సవాలు ముగిస్తారు.

వరసిద్ధిని సేవలో

రష్యా దేశస్తులు

విశాలాంధ్ర- చిత్తూరు: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని శనివారం రష్యా దేశస్తులు దర్శించుకున్నారు. స్వామివారి ఆలయంలో గణపతి హోమం సేవలోను పాల్గొన్నారు. రష్యా దేశానికి చెందిన సుమారు 45 మంది భక్తులు స్వామివారి దర్శం చుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో సూపరిటెండెంట్ వాసు, స్థానాచార్యులు ఫాణి కుమార్ శర్మ టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్ తదితరులు ఉన్నారు.

తరతరాల వారసత్వ సంపద

మన జానపదం..

- శ్రీసిటీలో జానపద సంస్కృతి కళలపై అలరించిన కృష్ణారెడ్డి ప్రసంగం

విశాలాంధ్ర–సత్యవేడు:శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక బిజినెస్ సెంటర్లో శనివారం నిర్వహించిన జానపద సంస్కృతి,కళలపై సాగిన ప్రసంగ కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. హైదరాబాద్ శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత అధ్యాపకులు ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి తనదైన శైలిలో వివిధ కథలు, పాటలు,మాండలికాలతో ప్రసంగం సాగించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.కృష్ణారెడ్డి తన ప్రసంగంలో.. "జానపదం అంటే జన పదం.ఈ జన పదానికి పుట్టినిల్లు పల్లెటూళ్ళ.ఆపల్లెల్లోని జనం నోట తరతరాలుగా అలవోకగా వస్తున్న పదాలు, పాటలే జానపద గేయాలు. సామెతలు, పొడుపుకథలు, గేయాలు, కథలు,కథాగేయాలు,వాద్యాలు,తిట్లు ఇవన్నీ జానపద సాహిత్యంలో భాగం.నృత్యాలు ఇందులో అంతర్భాగం. రెండు తెలుగు రాష్ట్రాలలో దీనికి ఎంతో చరిత్ర, ప్రాముఖ్యత వుంది.జానపద కళలను పలు కళా రూపాల వర్గీకరణలతో విభజించి ప్రదర్శనలు చేస్తారు. వీటిలో వెస్టీ నృత్యాలు,కథా గానాలు,బృంద నృత్యాలు, స్త్రీల నృత్యాలు, నాటకాలు, జంతు ఆటలు, బొమ్మలాటలు ప్రధానమైనవి. వెస్టీ నృత్యాలు ఒక్కరు మాత్రమే ప్రదర్శన చేస్తారు. కథా గానాల్లో కనీసం ముగ్గురు వుండి వివిధ గ్రామ దేవతల గురించి గానాలు చేస్తారు.వీటిలో పిచ్చు గుంట్ల కథ, ఉగ్గు కథ, కొమ్ము, పట్టం కథలు వున్నాయి. బృందాలుగా ఏర్పడి చేసే బృంద నృత్యాలలో కోలాటం,చెక్క భజన, తప్పెట, కీలు గుర్రం,మరకాలు ప్రధానంగా వాడుకలో ఉంది. ఆడవారు మాత్రమే పాల్గొనే స్త్రీల నృత్యాల్లో గొబ్బి నృత్యం, బతుకమ్మ,జడ కోలాటం ప్రముఖమైనది. బతుకు జీవనంలో భాగంగా జంతువులను మచ్చిక చేసుకుని సాగించే జంతువులాటలో గంగిరెద్దులాట, పాము ముంగీసు ఆట, ఎలుగుబంటి ఆటలు వున్నాయి. ఇక బొమ్మలాటల్లో తోలు బొమ్మలాట, బుట్ట, చెక్క, తాటాకు బొమ్మలాటలు ప్రదర్శనలు ముఖ్యమైనవి. అక్షర జ్ఞానం, సంగీత జ్ఞానం,శిక్షణ లేకున్నా ఎంతో అర్థవంతంగా,లయ,శృతి బద్దంగా సాగేదే జానపద కళల ప్రత్యేకం" అంటూ పేర్కొన్నారు.రాయలసీమ ప్రాంతంలో జానపద కళల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వీధి నాటకాలు,కడపలో భజనలు, కర్నూల్ లో గురవయ్య నృత్యం, అనంతపురంలో ఉరుముల నృత్యం ప్రధానమైనదిగా పేర్కొంటూ, వివిధ పాటలు, పద్యాల రూపంలో వాటిని వివరించారు. ఎంతో గొప్పదనమున్న జానపద గేయ సంపదను మన తరువాతి తరాల వారికి అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న ఆయన, ప్రతి ఒక్కరు తమ వంతు ప్రయత్నం చేయాలని కోరారు.చిగిచెర్ల కృష్ణారెడ్డి జానపద ఉపన్యాసాన్ని ప్రశంసించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, అంతరించిపోతున్న జానపద సంపదను పరిరక్షించే ప్రక్రియలో తమ వంతు చేయూత అందిస్తామని చెప్పారు. శ్రీసిటీ ప్రాంతంలో ఆధ్యాత్మిక, సాహిత్య వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీవాణి వేదిక ద్వారా ఈ తరహా మంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. గోపూజ మహోత్సవం.. జానపద కళలపై ప్రత్యేక కార్యక్రమంతో పాటు పెరటాశి నెల రెండవ శనివారం ప్రాశస్త్యం దృష్ట్యా శ్రీసిటీ శ్రీవాణి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి తదితరులు భక్తి శ్రద్ధలతో గోపూజలో పాల్గొన్నారు.